వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 డిసెంబర్ 2022

## అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.లక్ష చెక్కు వితరణ



కడప కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం కడప పర్యటనలో మార్గమధ్యలో భూమయ్య పల్లె గ్రామానికి చెందిన ఓబులేసు తన కుమారుని అనారోగ్య సమస్యను వివరించగా తక్షణమే స్పందించి రూ.లక్ష మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు శనివారం కడపలో అనారోగ్య బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప మేయర్ కె.సురేష్‌బాబు, జడ్పీటీసీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, ఉద్యానశాఖ వ్యవసాయ సలహాదారులు ప్రసాద్‌రెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, వైకాపా నాయకులు శ్రీరంజన్‌రెడ్డి, షఫీ, ఎల్లారెడ్డి, సోయబ్, సెక్రటరీలు పాల్గొన్నారు.






# శంకుస్థాపనలు చేసిన పనులన్నీ 2023 డిసెంబరు నాటికి పూర్తి

**- రూ.480కోట్ల నిధులతో వాటర్‌గ్రిడ్ ద్వారా ఇంటింటికీ నీరు - పులివెందుల మీదుగా పలు ప్రాంతాలకు విశాలమైన రోడ్లు**

**- ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు - పులివెందులను జాతీయస్థాయి నగరాలకు ధీటుగా తీర్చిదిద్దుతాం**

**- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**





పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త : 2019 నుండి పులివెందుల అభివృద్ధిలో భాగంగా చేసిన శంకుస్థాపనలకు సంబంధించిన పనులన్నీ 2023 డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రూ.480కోట్లతో వాటర్‌గ్రిడ్‌ను వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రతి ఇంటికీ మంచినీరు సరఫరా చేస్తామని తెలిపారు. గాలేరు-నగరి, హంద్రీ-నీవా సుజల స్రవంతి, ఎత్తిపోతల పథకం ద్వారా చక్రాయపేటకు చెందిన 23 చెరువులకు సాగునీరు అలాగే సీబీఆర్ ద్వారా యర్రబల్లె చెరువుకు, యూసీఐఎల్ పరిధి గ్రామాలకు 2024 నాటికి సాగు, తాగునీరు అందేలా చేస్తామన్నారు. యూజీడీ పనులను పులివెందుల, వేంపల్లె లోను అక్టోబరు 2023నాటికి పూర్తి చేస్తామన్నారు. పులివెందుల మీదుగా పలు ప్రాంతాలకు విశాలమైన రోడ్లను ఏర్పాటు చేసి తద్వారా జాతీయస్థాయి పట్టణాలకు ధీటుగా రవాణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఈ రోడ్లకు సంబంధించి భూ సేకరణ పూర్తయిందని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. పులివెందుల మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా పులివెందుల చుట్టూ బయట నుండి వచ్చే ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా జంక్షన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు చేయడమే కాదు.. ఇక మీదట అభివృద్ధి పనులు పూర్తి చేసి వాటి ప్రారంభోత్సవాలే ఉంటాయని, గత ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో కేటాయించే వాటాలో అప్పుల శాతం నేడు మన ప్రభుత్వంలో ఉన్న బడ్జెట్‌కు కేటాయించే వాటాలో అప్పుల శాతం తగ్గుముఖంగా ఉందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం పులివెందుల పట్టణంలో రూ.125కోట్ల అంచనా వ్యయంతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇడుపులపాయ నుండి బాకరాపురంలోని హెలిప్యాడ్‌కు చేరుకున్న ఆయన రోడ్డు మార్గంలో మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా ఐదు జంక్షన్లలో సుందరీకరణ పనులు పూర్తవడంతో విజయ హోమ్స్ సర్కిల్ నందు రూ.65 లక్షలతో నిర్మించిన ఆరోగ్యపథం సర్కిల్‌లో విగ్రహాల ఆవిష్కరణ చేశారు. అనంతరం కదిరి రోడ్డు సర్కిల్ నందు రూ.75లక్షలతో ప్రజాపథం జంక్షన్‌లో విగ్రహావిష్కరణ చేశారు. రూ.676లక్షల వ్యయంతో కదిరి రోడ్డు నందు చేపట్టిన విస్తరణలో భాగంగా పూర్తి చేసిన అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. అలాగే బొగ్గుడు పల్లెకు వెళ్లే సర్కిల్ నందు పల్లెపథం పేరుతో విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం రంగనాథస్వామి ఆలయం ఎదురుగా రూ.1.20 కోట్లతో ఆధునికీకరించిన కూరగాయల మార్కెట్‌ను, రూ.429.50 లక్షల పాడా నిధులతో అభివృద్ధి చేసిన వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును మైత్రి లేఔట్ వద్ద ప్రారంభించారు. రాయలాపురం వద్ద రూ.8.70కోట్లతో నిర్మించిన నాలుగులేన్ల బ్రిడ్జిని సీఎం జగన్ ప్రారంభించారు. నాడు-నేడులో భాగంగా అహోబిళాపురంలో రూ.14.60కోట్లతో నిర్మించిన నూతన మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రూ.2.25కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్‌ను సీఎం ప్రారంభించారు. రూ.12.50 కోట్లతో పూర్తి యాంత్రీకరణతో నడిచే గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్‌ను ప్రారంభించారు. అంతకుముందు రూ.22.40కోట్ల పాడా నిధులతో అధునాతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండును సీఎం జగన్ ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు పులివెందులలో బస్ టెర్మినల్ కూడా కట్టుకోలేదని పలు సందర్భాల్లో చెబుతున్నాడని, నేడు రూ.125కోట్ల నిధులతో పూర్తి చేసి ప్రారంభించిన అభివృద్ధి పనుల భవనాలను చూసి విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. పేదల, రైతుల తలరాతలను మారుస్తున్నానని, నేను చేస్తున్న అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలనూ కైవసం చేసుకునేందుకు కారణం అవుతాయన్నారు. పులివెందుల నుండి ఇచ్చాపురం వరకు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి ప్రయివేటు స్కూళ్లకు ధీటుగా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నానన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రంలో రూ.1080కోట్లతో రోడ్ల విస్తరణ చేస్తున్నామన్నారు. ముద్దనూరు నుండి పులివెందుల మీదుగా కొత్తపల్లె, గోరంట్ల వరకు రూ.840కోట్లతో ఫోర్‌లేన్ రోడ్డు, అలాగే విజయవాడ నుండి బెంగళూరుకు పులివెందుల మీదుగా ఆరులేన్ల రోడ్డును వేయడం జరుగుతోందన్నారు. పులివెందులను జాతీయస్థాయిలో అభివృద్ధి అయిన పట్టణాలకు పోటీగా అభివృద్ధి చేస్తున్నానన్నారు. అలాగే జీఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్, ఎత్తిపోతల పథకం కింద పులివెందుల నియోజకవర్గంలో తాగు, సాగునీరు పుష్కలంగా అందేలా చేస్తానన్నారు. రూ.480కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా వాటర్‌గ్రిడ్ పనులను 2023 నాటికి పూర్తి చేస్తామన్నారు. 2023 డిసెంబరు కల్లా యూజీడీ పనులు, క్రీడా సముదాయాలు, అత్యున్నత ప్రమాణాలతో రూ.87కోట్ల నిధులతో షాపింగ్ మాల్‌ను, ఉలిమెళ్ల సరస్సు సుందరీకరణ, రూ.500కోట్లతో నిర్మించిన వైఎస్ఆర్ మెమోరియల్ మెడికల్ కళాశాల నందు హాస్పిటల్ జులై 2023 నాటికి ప్రారంభించి డిసెంబరు 2023లోగా కళాశాల నిర్మాణాలను కూడా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పూర్తి యాంత్రీకరణతో నడిచే గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్లను పలు చోట్ల ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తామన్నారు. 2019 నుండి చేసిన శంకుస్థాపనలన్నింటినీ 2023 డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జేసీ సాయికాంత్‌వర్మ, ఎస్పీ అన్బురాన్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన సీఎం జగన్



వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సీఎం జగన్, తదితరులు.

వేంపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద శనివారం నివాళులర్పించారు. పులివెందుల పర్యటనకు వచ్చిన ఆయన వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ప్రార్థించారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గంగుల ప్రభాకర్‌రెడ్డి, గోవిందరెడ్డి, జిల్లా కలెక్టరు విజయ్ రామరాజు, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, జిల్లా ఎస్పీ అన్బురాన్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ట్రిపుల్‌ఐటీ ప్రొఫెసర్ కె.సి.రెడ్డి, హైయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, తదితరులు డాక్టర్ వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ విగ్రహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పింఛన్లు తొలగింపు పై ఆందోళన ...

**ముని్సపాలిటీలో 1200 పింఛన్లు తొలగింపునకు నోటీసులు - అర్హత ఉన్నా తొలగింపు**

**సచివాలయ సిబ్బందిపై ధ్వజమెత్తుతున్న వృద్ధులు - సచివాలయ సిబ్బందే కారణమంటున్న నాయకులు**

**భగ్గుమంటున్న పింఛన్ల తొలగింపు రగడ**



బావనారాయణ నగర్ సచివాలయంలో ఆందోళన చేస్తున్న వృద్ధులు

బద్వేలు, డిసెంబరు 24 ప్రభాతవార్త : వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరాగా నిలిచిన ఆసరా పథకం నేడు వారి గుండెల్లో గుబులు పుట్టేలా చేస్తోంది. పింఛన్ల తొలగింపుకు సచివాలయ అధికారులు నోటీసులు జారీ చేస్తుండడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు భగ్గుమంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు మా పింఛన్లు తొలగిస్తే చచ్చిపోతామంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇలాగే తొలగిస్తూ నోటీసులు జారీ చేశారని, మళ్ళీ ఇప్పుడు తొలగిస్తున్నట్లు ప్రకటన చేయడం ఎంత వరకు సమంజసం అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆసరా పింఛనే మాకు బాసట అని, అది లేకపోతే మా ఇంటిలో బిడ్డలున్నా చూసుకోలేని పరిస్థితి ఉండేదని, ఆ పింఛన్ ద్వారానే జీవనం సాగిస్తున్నామంటూ వృద్ధులు మండి పడుతున్నారు. బద్వేలు మున్సిపాలిటీలో 7480 మందికి ఆసరా పింఛన్లు వస్తుండగా నేడు 1200 మంది పింఛన్లు తొలగిస్తున్నట్లు అధికారికంగా అధికారులు చెబుతున్నా 2 వేల పింఛన్లు పైగా తొలగిస్తున్నట్లు నోటీసులు అందాయి. ఇలా తొలగించడానికి కారణాలు అధికారులు అనేకం చెబుతున్నా, అర్హత ఉన్నా తొలగింపు ఏమిటని మండి పడుతున్నారు. ఇదంతా ఆ వార్డులో నాయకులకు తలనొప్పిగా మారింది. మా పింఛన్ ఎందుకు తొలగించారంటూ నాయకుల వద్ద గొడవకు దిగుతున్నారు. వెయ్యి చదరపు గజాలు ఇల్లు ఉంటే పింఛన్ తొలగించాలంటూ నిబంధనలు ఉన్నాయని, అలాగే వారి పేరుతో ఇంటి పన్ను వచ్చినా పింఛన్ తొలగిస్తామంటూ అధికారులు చెబుతున్న వాటిలో చాలా వరకు వాస్తవాలు కనపడడం లేదు. వెయ్యి గజాలు ఇల్లు లేని యజమాని పింఛన్ కూడా తొలగించారు. పెద్దలు అప్పుడు ఎప్పుడో చిన్న ఇల్లు నిర్మించుకొని వారి పేరునే ఇంటి పన్ను కడుతూ వస్తుంటే ఆ సాకుతో ఆ ఇంటిని పెద్ద బంగ్లాగా చూపిస్తూ పింఛన్ తొలగించారు. ఏ ఆధారం లేక బాడుగ ఇంటిలో ఉంటూ కూలీ పని చేసుకొని జీవిస్తుంటే ఆ బాడుగ ఇంటిలో ఉండే యజమానికి ఆ ఇంటిని ఆధార్ లింక్ చేసి పింఛన్ తొలగించారు. ఇంటిలో కొడుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఎక్కడో బ్రతుకుతూ తల్లిదండ్రులు ఇంటిలో జీవనం సాగిస్తుంటే ఆ సాకుతో కూడా పింఛన్ తొలగించారు. ఇలా అనేక సాకులతో పింఛన్ తొలగింపుతో మున్సిపాలిటీలో అన్ని వార్డులలోని సచివాలయాల వద్ద వృద్ధులు ఆందోళనకు దిగారు. మేమే ఆధారం, మా ప్రభుత్వమే పింఛన్ ఇస్తుంది, మీకు పెద్ద దిక్కు అన్న నాయకులే మా పింఛన్ తొలగించడం ఏమిటంటూ వృద్ధులు కన్నీరు మున్నీరవుతున్నారు. దీంతో 35వ వార్డులోని కోట వీధిలో వార్డు కౌన్సిలర్ బిజ్జం రాజేశ్వరి, ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణయ్య వద్దకు పింఛన్‌దారులు క్యూ కట్టడంతో సచివాలయం అధికారులపై వార్డు ఇన్‌ఛార్జ్ రమణయ్య భగ్గుమన్నారు. సచివాలయ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అర్హత ఉన్నా పింఛన్ ఎందుకు తొలగించారు? మీరు వార్డులోకి వెళ్ళి పరిశీలించి పింఛన్ తొలగింపుకు నివేదిక పంపాలి తప్పా, చూసీ చూడనట్లు పంపడం పట్ల ఈ రోజు తొలగింపులో వారి పేర్లు ఉన్నాయని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఏం సమాధానం చెప్పాలని మండి పడ్డారు. కోట వీధిలో 40 పింఛన్లు పైగా తొలగింపుతో ఆందోళన చెందారు. ప్రతి వార్డులోను 100 కు పైగా పింఛన్లు తొలగిస్తున్నట్లు నోటీసులు అందాయి. దీంతో నాయకులు తలలు పట్టుకుంటున్నారు. సమాధానం చెప్పలేక ఇరకాటంలో పడ్డారు. ఏది ఏమైనా అర్హత ఉన్న వారి పింఛన్ల తొలగింపు పట్ల అధికారులు పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు.

## మాండేస్ తుఫాన్ బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఒంటిమిట్టడి, సెంబర్24 ప్రబాతవార్త: మండలంలో మాండేస్ తుఫాన్ కారణంగా ఇల్లు కోల్పో యిన బాదితులకు, మృతి చెందిన మహిళకు సంబందించిన చెక్కులను శనివారం స్దానిక ఎంపిడిఓ కార్యలయంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పంఫి ణీ చేశారు. మండలంలోని గోల్లపల్లి గ్రామంలో మాండూస్ తు ఫాన్ కారణంగా ఇల్లు కోల్పోయారు. ఆలాగే ఒక మహిళ మృతి చెందినది.మాండూస్ తుఫాన్ బాది తుల వారి కష్టాలను మన రా ష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకేళ్ళి ఆన్ని విదాల ఆదుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి స్పందించి చెక్కులు పంఫిణి చేయాలని ఆదేశించార న్నారు. మృతి చెందిన పద్మావతమ్మ భర్త చిన్న నాగయ్యకు4లక్షల చెక్కు,ఇల్లు కోల్పోయిన శంకరమ్మకు 95100 రూపాయల చెక్కులను పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్దన్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎంఎ డిఓ రెడ్డెయ్య, గోల్లపల్లి సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, బ్యాంక్ శివారెడ్డి, గజ్జల శ్రీనివాసుల రెడ్డి, తదితరులుపాల్గోన్నారు.

## కడప మేయర్ సురేష్ బాబు అస్వస్థత



కడప కార్పొరేషన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : కడప నగర మేయర్ కె.సురేష్ బాబు అస్వస్థతకు గురయ్యారు. కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్యుల సూచన మేరకు మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. అయితే మేయర్ ఆరోగ్య విషయమై ఆందోళన చందాల్సిన అవసరం లేదని త్వరగా కోలుకోని ప్రజా సేవలలో పాల్గోంటారని వైసిపి నాయకులు పేర్కొన్నారు.

## ప్రార్థనా కూటముల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్



వేంపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఇడుపులపాయ చర్చిలో ప్రార్థనా కూటముల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన క్రిస్మస్ ప్రార్థనలు చేశారు. చర్చిలోని వారిని ఆప్యాయంగా పలకరించి అభివాదం చేసుకుంటూ వెళ్లారు.






## ప్రపంచ స్థాయి పోటీకి నిలిచేలా విద్యారంగంలో వినూత్న సంస్కరణలు

**- నాడు-నేడుతో దశ మారిన ప్రభుత్వ పాఠశాలలు - పనుల నాణ్యతకు అహోబిళాపురం ఉన్నత పాఠశాలే స్ఫూర్తిదాయకం**

**- పాఠశాల ప్రారంభంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి**



పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త : మన రాష్ట్ర విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్న ప్రధాన ఆశయంతో రాష్ట్ర విద్యారంగంలో ప్రభుత్వం వినూత్న సంస్కరణలు తీసుకురావడం జరిగిందని, నాడు-నేడుతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల దశ మారిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.14.60కోట్లతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాలు, రూ.2.25కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నాడు-నేడు పనుల నాణ్యత ఈ అహోబిళాపురం ఉన్నత పాఠశాలలో నిర్మించిన భవనాలే స్ఫూర్తి దాయకం అని, ఈ పాఠశాల భవనాలు దేశానికే తలమానికంగా నిలుస్తాయని సీఎం అన్నారు. విద్యారంగంలో మన రాష్ట్ర విద్యార్థులు అందరికీ పోటీదారులుగా నిలిచేలా చేసేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే ద్విబాషా పుస్తక ముద్రణలు చేపట్టడం, 8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఉచితంగా ఇవ్వడం, బైజూస్ సంస్థ ద్వారా ఆన్‌లైన్ బోధనను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చడం జరిగిందని, అలాగే మూడవ తరగతి నుండే సబ్జెక్టు వారిగా ఉపాధ్యాయులను నియమించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధనను విద్యార్థులకు అందుబాటులో తెచ్చామన్నారు. జగన్ మామయ్య ఉన్నంత వరకు ఏ విద్యార్థికీ చదువు విషయంలో ఎటువంటి ఆటంకం రాకుండా చూసుకుంటానని చెప్పారు. ప్రతి విద్యార్థికి విద్యా సంవత్సరం ప్రారంభం లోనే జగనన్న విద్యా కిట్‌లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు. జగనన్న గోరుముద్దలో భాగంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనాలను విద్యార్థులకు అందేలా చూస్తున్నామన్నారు. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, విదేశీ విద్య, తదితర పథకాల ద్వారా ప్రతి పేదవాడికి ఉన్నతమైన విద్యను ఉచితంగా అందుబాటులోకి తెచ్చి వారి అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులందరు థ్యాంక్యూ మామయ్య అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. విద్యార్థులందరినీ ఆప్యాయంగా సీఎం జగన్ పలకరించారు. రోటరీపురం వద్ద రూ.50కోట్ల ఎంఏయూడీ నిధులతో ఏర్పాటు చేసిన 10 ఎంఎల్‌డి, ఎస్టీపీలను సీఎం ప్రారంభించారు. రూ.12.50కోట్లతో పూర్తి యాంత్రీకరణతో నడిచే గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్‌ను ప్రారంభించి అనంతరం రోడ్డు మార్గాన బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్ ద్వారా ఇడుపులపాయకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, పాఠశాల విద్యా రీజనల్ జాయింట్ డైరెక్టరు వెంకట కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు, ఎస్ఎస్ఏ పీవో ప్రభాకర్‌రెడ్డి, దేవాదాయ శాఖ సహాయ సంచాలకులు శంకరబాలాజి, వివిధ విద్యాశాఖ అధికారులు, కౌన్సిలర్లు కిషోర్, డేనియల్, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల అభివృద్ధి కమిటి ఛైర్మన్లు, స్థానిక నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ భారత్‌పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు మండలంలోని అమృత నగర్ లో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వెంకటేష్ అనుకోకుండా రాళ్లు కొట్టే యంత్రం తగిలి కడుపుకు గాయాలవడంతో కుటుంబాన్ని పోషించే క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న జై భీమ్ భారత్ పార్టీ కడప జిల్లా వారు తక్షణమే స్పందించి చౌటపల్లి నివాసి మార్తల ఓబులరెడ్డి అనే దాత ద్వారా ఒక నెలకు సరిపడా సరుకులు కూరగాయలు బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పల్లె రమేష్ ఎంఆర్పిఎస్ శివ బద్రి కాంతయ్య టి కుమార్ ఎం కుమార్ శ్రీకాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధి పనులు తక్షణం ప్రారంభించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 24

ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పాలక సంఘం సాధారణ సమావేశంలో ఈద్గా అభివృద్ధి పనులకు ఏప్రిల్ నెలలో ఆమోదం తెలిపినా ఇంతవరకు టెండర్లు పిలవక, పనులు ప్రారంభించలేదని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మున్సి పల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో మైనారిటీ కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్ షేక్ మునీర్ లు శనివారం మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్యకు వినతి పత్రం అందజేశారు. గతంలో ముస్లిం కమిటీ సంబంధించిన కొరపాడు రోడ్డులో గల ఈద్గాను సందర్శించి మౌలిక వసతుల అభివృద్ధి చేయాల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని విన్నవించు కున్నామని తెలిపారు. తక్షణమే స్పందించిన ఆయన ఈద్గాను సందర్శించి మౌలిక వసతులు అభివృద్ధి పనులు ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్‌కు లేఖ ద్వారా ఆదేశించారన్నారు. అనంతరం పాలకవర్గం కేబుల్ అజెండాగా మున్సిపల్ కౌన్సిల్లో ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు కానీ అప్పటినుండి ఇప్పటివరకు అభివృద్ధి పనుల కార్యాచరణకు నోచుకోలేదని కావున తక్షణమే ఈద్గా అభివృద్ధి పనులపై దృష్టి సారించి పనులు ప్రారంభించాల్సిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు..

### ఈద్గా పనులపై కమిషనర్‌కు వినతి

పట్టణం కొరపాడు రోడ్డులోని పవిత్రమైన ఈద్గా మైదానాన్ని మరమ్మతులు మరియు అభివృద్ధి పనులకు సంబంధించి సరిత గతిగా ప్రారంభించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పదకోట బంగారు ముదిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ కౌన్సిలర్లు శనివారం మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్యకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి మైనారిటీ నాయకులు మైనారిటీ సోదరులు మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయులు స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 24

ప్రభాతవార్త :



మనకెంతో ఆప్తులు ఆత్మీయులు మరణిస్తే వారి పేరును చిరస్థాయిగా నిలిపేటట్లు వారి స్మారకార్థం పేద ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక ఒకటవ వార్డులో పోరెడ్డి సుజాతమ్మ ఫౌండేషన్ చైర్మన్ పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్టియన్ మహిళలకు ఆయన శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం క్రిస్మస్ పండుగ జరుపుకునే క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. లోక రక్షకుడైన ఏసుప్రభు వారి ఎల్లప్పుడూ రక్షించి సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని ప్రభువును వేడుకున్నారు. ఆత్మీయులు ఆప్తులు మరణిస్తే వారి స్వార్థకార్థం పేద ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అందులో భాగంగా వైసిపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి సతీమణి సుజాతమ్మ మరణిస్తే ఆమె స్మారకార్థం పోరెడ్డి సుజాతమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ తన సతీమణి సుజాతమ్మ జ్ఞాపకార్థం ఎమ్మెల్యే రాచమల్లు స్ఫూర్తితో పేద ప్రజలకు ఉపయోగపడేలా పల సేవా కార్యక్రమాలు నిత్యం కొనసాగిస్తామన్నారు అందులో భాగంగా క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరీమణులకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, సారి సుభాష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి, మార్తల చిన్న ఓబులరెడ్డి, బొందిలి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రసపుత్ర రజని , సంజీవకర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయ చంద్రాపురంలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

గోపవరం,డిసెంబర్ 24 ప్రభాతవార్త;



మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలోని పిపికుంటకు సమీపాన ఉన్న విజయ చంద్రాపురం చర్చిలో బ్రదర్ మోజస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభం అయ్యాయి.అనంతరం బ్రదర్ మోజస్ మాట్లాడుతూ పేదలకు తన వంతు చేయూతను అందింస్తామన్నారు.ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్దనలతో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.అదే విదంగా సమస్యల పరిస్కారం కోసం ప్రత్యేక ప్రార్దనలను నిర్వహిస్తూన్నామనా న్నరు. సభా ప్రాంగణంలో ప్రత్యేకాలంకరణ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించండి

వేంపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త :



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి, మన్ననలు పొందాలని వేంపల్లె మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లె లోని అయాన్ బజాజ్ షోరూం నందు ఎండీ డాక్టర్ షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో పల్సర్ పి-150 నూతన మోడల్ వాహనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞాన రంగంలో తమ షోరూంకు విచ్చేసే వాహన కొనుగోలుదారులకు మంచి సర్వీస్ అందజేస్తూ ప్రశంసలు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, షేక్‌షా, ఎస్.కె.మునీర్, సహదేవరెడ్డి, వేముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహునికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం.డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లావాండ్లపల్లి సమీపంలో మాండవ్య నది ఒడ్డున వెలసిన మహిమాన్యుతుడు మండెం రాయుడుగా పిలుచుకునే లక్ష్మీనరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో స్థానిక భక్తులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని స్వామి వారి కి అభిషేకాలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులచే ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సమస్యలు పరిష్కరించడమే భూమి హక్కు కార్యక్రమం: ఎమ్మెల్యే

పీలేరు, డిసెంబరు 24 ప్రభాతవార్తః



రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలు భూమిలేని నిరుపేదలకు భూమి సమస్యలు పరిష్కరించేందుకు భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం హర్షించ దగ్గ విషయమని ఎమ్మెల్యే చింతల అన్నారు. శనివారం ఆయన భూమి హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి మరో డైరెక్టర్ నాగరాజమ్మ, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, మాజీ సర్పంచి హుమయూన్, కేవి.పల్లె జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి, 5 మండలాల తహశీల్దార్లు, పార్టీ అధ్యక్షులు వైసీపీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాత్రి ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

వాల్మీకిపురం, డిసెంబరు 24 ప్రభాతవార్తః



ధాత్రి ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయమని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో దాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో రూ.500 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధా త్రి ఫౌండే షన్ ఆధ్వర్యంలో ప్రతి మాసం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను పంపి నీ చేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. అనంతరం డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటే త్వర గా వ్యాధిని నయం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, సమస్త సభ్యులు మురళి, రమణ, టీబీ యూనిట్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 62 పరుగులు తేడాతో మదనపల్లె జట్టు విజయం

వాల్మీకిపురం, డిసెంబరు 24 ప్రభాతవార్తః



స్థానిక జీవీఎస్సీఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో జీవీఎస్సీఎస్ లెజెండ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో రెండవ రోజైన శనివారం కదిరి క్రికెట్ జట్టుతో మదనపల్లె క్రికెట్ జట్టు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచి మదనపల్లె జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. అనంతరం 148 పరుగులు లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన కదిరి జట్టు 15.2 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 85 పరుగు లు చేయడంతో 62 పరు గులు తేడాతో మదనపల్లె క్రికెట్ జట్టు విజయం సొంతం చేసుకుంది. మాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును హరిబాబు కైవసం చేసు కున్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్ క్రీడాకారులు శ్రీధర్, ఖాదర్‌బాబు, సునీల్, భరత్, శ్రీకాంత్, లాలా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వాల్మీకిపురం, డిసెంబరు 24 ప్రభాతవార్తః



సీజినల్ జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి శ్రీవిద్య అన్నారు. శనివారం మండలంలోని కూరపర్తిలో చింతపర్తి పీహెచ్‌సీ ఆధ్వర యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ స్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరాలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపినీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, వైద్య సిబ్బంది రమ్యశ్రీ, రెడ్డెమ్మ పాల్గొన్నారు.

## 10 లీటర్ల సారాయి స్వాధీనం

కేవి.పల్లె, డిసెంబరు 24 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె, కురవపల్లె గ్రామంలో దాడులు నిర్వహించగా కష్ణయ్య అతని వద్ద 10లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. ఈదాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, సిబ్బంది రాఘవయ్య, యోగానంద, లోకేష్, సురేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## 29వ తేదీలోగా ట్యాబ్‌లు పంపిణీని పూర్తి చేయాలి

### -ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య

రాయచోటి.డిసెంబర్ 24 ప్రభాతవార్త



జిల్లాల కలెక్టర్‌లతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాల కొండయ్య వైఎస్ఆర్ పెన్షన్ కానుక, కొత్త రేషన్ కార్డులు, 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌లు, వంటి విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ వైఎస్సార్ పెన్షన్ కానుకకు సంబందించి పథకం కింద ఇచ్చే మొత్తాన్ని 2500 నుంచి 2700 రూపాయలకు పెరుగుతుందని ఆమె చెప్పారు. 8వ తరగతి విద్యార్థులకు జారీ చేసిన బైజుస్ ఎడ్యుకేషన్‌లో కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లకు సంబందించి ఈనెల 29లోగా పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌లం దరిని ఆమె ఆదేశించారు. కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ రేషన్ పంపిణి సరిపడా బియ్యం, చక్కెర అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా పౌరసర ఫరాల అధికారు లును ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పౌర సరఫరాల అధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

రాయచోటి టౌన్.డిసెంబర్ 24 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని నారాయణ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఏజిఎం బి.చెన్నకేశవరాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని దీనికోసం క్రైస్తవులు తమ ఇళ్లను, చర్చిలను అందంగా అలంకరిస్తారని క్రిస్మస్ ముందు రోజు రాత్రి శాంతాక్లాస్ వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని వారు నమ్ముతారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ డి.శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.ఖాదర్‌వలి, కోఆర్డినేటర్ జెరూస, వైస్‌ప్రిన్సిపల్ సుగుణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలపై దర్యాప్తు చేసే ధైర్యం ప్రభుత్వానికుందా?

రాయచోటి.డిసెంబర్ 24 ప్రభాతవార్త



రాయచోటి నియోజకర్గంలో జరిగిన భూకబ్జాలపై వైసిపి ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు చేసే ధైర్యం ఉందా అని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రాయచోటి పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో వైసిపి నాయకులు భారీ ఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అధికారులు భయపడి చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ జరిగిన భూ కబ్జాలపై అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అధికారులు కూడా అధికార పార్టీకి అడుగులకు మడుగు లొత్తుతూ బాధ్యతలు మర్చిపోయారన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన అన్నమాచార్య విద్యార్థులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త



స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇటీవల జరిగిన స్వయం నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నికల్ ఎన్ హ్యాన్స్ అండ్ లర్నింగ్ ఎగ్జామ్‌లో జాతీయ స్థాయిలో 37వ స్థానం సాధించారు. ఐఐటి, ఎన్ఐటి విద్యా సంస్థల్లో విద్యార్థులతో పోటీపడి 11 మంది ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలిపారు. గోల్డ్ టాపర్ ఒకరు, గోల్డ్‌ప్లస్ ఎలైట్ ఒకరు, సిల్వర్ ప్లస్ టాపర్ 59 మందితో పాటు 833 మంది సిల్వర్ ప్లస్ ఎలైట్, 558 మంది ఎలైట్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌పిటిఎల్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అన్నమాచార య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగి రెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డీన్ ఎం.సుబ్బారావు, కోఆర్డినేటర్ ఎన్.కిషోర్‌కుమార్ అభినందించారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ రీజనల్ కౌన్సిలర్‌గా శరత్‌కుమార్‌రాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త



వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్‌గా రాజంపేటకు చెందిన కె.శరత్ కుమార్‌రాజుకు ఉత్తమ అవార్డు దక్కింది. శనివారం నెల్లూరులో వాకర్స్ ఇంటర్నేషనల్ 31వ యాన్యువల్ కన్వెన్షన్ జరిగింది. ఈ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, ఇతర ప్రతినిధులు శరత్‌కుమార్ రాజుకు ఉత్తమ రీజనల్ కౌన్సిలర్‌గా అవార్డును అందజేశారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని శరత్‌కుమార్ రాజు పేర్కొన్నారు.

## విక్టరి పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవోపేతంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి యేదాది ముందస్తు క్రిస్మస్ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రాంతీయతకు చిహ్నాలుగా పండుగలను నిర్వహిస్తు న్నామని ముఖ్యంగా చిన్నారులు వివిధ రకాలైన వేషాలు, మరియ, యేసు ప్రభువు, యేసేపు తదితర వేషాలతో చిన్నారులు అత్యంత రూపవంతంగా క్రీస్తు పుట్టుకను అద్భుతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్, పాఠశాల సిబ్బందితో పాటు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలు వురికి బహుమతులను అందజేశారు.

## వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలి : జెసి

రాయచోటి.డిసెంబర్ 24 ప్రభాతవార్త



జాతీయ వినియోగదారులు దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు వినియోగదారులు హక్కులను తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా కోరారు. జాతీయ వినియోగదారులు దినోత్సవం సందర్భంగా జిల్లా ఆహార పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల కమీషన్‌లలో కేసు లను సమర్ధవంతంగా పురష్కరించడం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా, కడప జిల్లా వినియోగదారుల కమీషన్ చైర్మన్ అబ్దుల్ రఫిక్ ప్రత్యేక ఆహ్ మ్నితులగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, జిల్లా వ్యవసాయఅధికారి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక ధరలకు మందులు విక్రయించే కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. కమీషన్ చైర్మన్ అబ్దుల్ రఫిక్ మాట్లాడుతూ కేసు లు సత్వర పరి ష్కారానికి వినియోగ దారులు రక్షణ చట్టం 2019ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని ఆయన అన్నారు. జెసి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, విని యోగదారుల కమీషన్‌ల ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. సమావేశానికి జిల్లా అధి కారులు, విద్యార్థులు, వినియోగదారులు హాజరయ్యారు.

## బదిలీల కౌన్సిలింగ్ రీషెడ్యూల్ చేయాలి : యుటిఎఫ్

బద్వేలు అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :



ఉపాధ్యాయ బదిలీలలో అసంబద్ధ విధానాల కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని, జీవోలోని అసంబద్దాలను సవరించి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం చేసిన తరువాతనే బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించాలని, దీనికి అనుగుణంగా బదిలీల షెడ్యూల్‌లో మార్పులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యా లయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బదిలీల కౌన్సిలింగ్ నిలిపివేస్తే ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని, కాబట్టి మరి కొంత సమయం ఇచ్చేలా బదిలీల షెడ్యూల్ మార్పు చేయాలన్నారు. 2020 బదిలీలకు ఇచ్చిన జీఓ 54 లోని అంశాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శశిధర్ కుమార్, గోపవరం మండల అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీరువా పంపిణీ

రామాపురం.డిసెంబర్ 24 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో సానిపాయి పంచాయతీకి చెందిన పైడి వెంకటయ్య, పైడి కాంతమ్మ జ్ఞాపకార్దం కుమారుడు పైడి రమేష్ ఆర్థిక సౌజన్యంతో రామాపురం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం వైద్యాధికారి విజయ్‌కుమార్‌కు బీరువా అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రామాపురం మండలంలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి బీరువా అంజేసినందుకు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాత పైడి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార క్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాద్యక్షులు లయన్ వి.హరిష్‌చంద్ర, రియాజ్, నాగేశ్వర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్లూరు, హసనాపురం గ్రామాలలో పొలంబడి

రామాపురం.డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని చిట్లూరు హసనా పురం గ్రామంలో యూనిట్ వివోలో శనివారం వ్యవసాయ అధికారిని నాగమణి పొలంబడి నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఈవో నాగమణి మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమానికి చిట్లూరు, హసనాపురం సంబందించిన వ్యవసాయ సిబ్బంది పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. చిట్లూరు రైతు భరోసా కేంద్రంలో ఉన్న సూర్య మండల ప్రదర్శనను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కూరగాయలు వేసుకోవడం ద్వారా మన ఆరోగ్యము బాగుంటుందని రైతులుకు తెలిపారు. కార్యక్రమానికి విఎఎస్, రామాపురం మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకరమణ, ఎంసిఎ వెంకట్రామి రెడ్డి, ఎల్1, ఎల్2, ఎల్3లు పాల్గొన్నారు.

## 28న మహిళలకు కబడ్డీ పోటీలు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, వికసిత పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వికసిత పౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మిదేవి తెలిపినారు ఈ పోటీలకు 15 సంవత్సరముల నుండి 29 సం!! ల యువతులకు మరియు మహిళలు ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాల వారు కబడ్డీ పోటీలకు పాల్గొన వచ్చునని ప్రవేశం ఉచితం అని , గెలుపొందిన విజేతలకు 10 వేలు ప్రథమ విజేత, 7 వేలు, ద్వితీయ విజేత, 5వేల రూపాయలు, తృతీయ విజే తలకు ఉం టాయని ఆమె తెలిపారు. పాల్గొన్న వారిక కన్సోలేషన్ బహుమతులు. షీల్డ్ మరియు క్యాష్ ప్రధానం చేస్తామన్నారు. పాల్గొనదలచిన వారు 28వ తేదీన ఉదయం 8 నుండి 9 గంటలలోపు అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ నందు హాజరు కాగలరు. సంప్రదించవలసిన నెంబర్ లు : 9642471600, 8688892703, 9154195061. 27న పాల్గొనదలచినవారు 27 సాయంత్రం 5 గంటల లోపల పై నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలనికోరారు. భోజనవసతి కల్పించినట్లు వివరించారు.


### PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Boreddy Gurramma W/o Lakshumaiah aged about _ years, resident of Door No.2/1029, Nehru Nagar, Chinnachowk, Y.S.R.Kadapa District ,Andhra Pradesh,Kadapa District, Andhra Pradesh,.by motgages, sale agreements, cour attachments, court disputes, etc, shall be informed to the addresses mentioned below within 5days. from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

Schedule of property

Y.S.R.Kadapa District, Kadapa Registration District, Kadapa Sub District, Kadapa City and Municipal Corporation, Ward No.2, Nehru Nagar, Chinna Chowk village accounts, Circar Dry, D.No.59/B1 an extent of Ac.0.20 cents and in it an extent of Ac.0.03 cents and in it Eastern side an extent of Ac.0.01 ½ cents or 0.006 hectors of site and in it constructed RCC building, bounded on:
East: Site of Manubolu Venkataramanaiah, West: Site of M.Gangaiah, North:K.C.Canal, South:14 links width Road;

Within these, site admeasuring East to West 23 ¾ links or 4.77 mts and North to South 63 links or 12.80 mts comprising a total extent of Ac.0.01 ½ cents or 0.006 hectors or 72 ½ sq.yards of site and in it constructed RCC building along with all fixtures and appurtenant site therein including right of way and all easementary rights.

**SHAIK KHAJA MOHIDDDIN,** ADVOCATE KADAPA

### PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Sri.Sri.Veeramreddy Chinna Konda Reddy S/o V.Chinna Paleti Reddy .2).Sri. Veeramreddy Mallikarjuna Reddy S/o V.Chinna Konda Reddy, residents of Agastha lingayapalli Village, Nallingayapalli Post, Kamalapuram MandalKadapa District, Andhra Pradesh,.by motgages,sale agreements,cour attachments,court disputes,etc,shall be informed to the addresses mentioned below within 5days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

Schedule of property

Schedule-I

[Property covered under Doc.No.3363/2010 of V.Chinna Konda Reddy]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Yarraguntla Mandal, Valasapalli Gram Panchayat and village accounts, Circar Dry, Sy.No.182 a total extent of Ac.9.67 cents and in it an extent of Ac.4.18 ½ cents and in it an extent of Ac.0.36 cents or 0.144 hectors of land, bounded on:-
East: Remaining land of vendor, V.Eswara Reddy, West: Remaining land of vendor, V.Eswara Reddy, North: Remaining land of vendor, V.Eswara Reddy, South: Road;

Within these an extent of Ac.0.36 cents or 0.144 hectors of land along with right of irrigation, right of way and all easementary rights.

Schedule-II

[Property covered under Doc.No.3129/2020 of V.Mallikarjuna Reddy]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Kamalapuram Mandal, Nallingayapalli Gram Panchayat and village accounts, Circar Dry, D.No.129/2 a total extent of Ac.2.08 cents and in it an extent of Ac.0.02 cents or 96.8 sq.yards of vacant site and in it constructed basement, bounded on:-
East: Road, West: D.A.V.High School, North: Land of Bharathi Cements, South: Land of Duggireddy Lakshmi Devi;

Within these site admeasuring East to West 43 ft. or 13.11 mts and North to South 20 ft. or 6.1 mts comprising a total extent of 96.8 sq.yards or Ac.0.02 cents and in it constructed basement admeasuring East to West 35 ft. or 10.66 mts and North to South 16 ½ or 5.05 mts comprising a total extent of 577.5 sq.ft. along with right of way and all easementary rights.

Schedule-III

[Property covered under Doc.No.1020/2022 of V.Mallikarjuna Reddy]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Yerraguntla Mandal, Yerraguntla Nagar Gram Panchayat, Yerraguntla village accounts, Ward No.2, Maheswara Nagar Interior Area, Near Door No.2-126, Circar Dry, Sy.No.668 a total extent of Ac.13.03 cents and in it Plot bearing No.24 an extent of Ac.0.05 cents and 987 sq.links or 289.7 sq.yards of vacant site, bounded on:-
East: 15 ft. width Road left over by the applicant, V.Mallikarjuna Reddy, West: Land of Surendranatha Reddy, North: Site in Plot No.23 of Mallikarnjuna Reddy, South : Site in Plot No.25;

Within these site admeasuring East to West 63 ft. or 19.2 mts and North to South 41.4 ft. or 12.6 mts comprising a total extent of Ac.0.05 cents and 987 sq.links or 289.7 sq.yards of vacant site along with right of way and all easementary rights.

**SHAIK KHAJA MOHIDDDIN,** ADVOCATE KADAPA,

### PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Sri.Bogireddy Praveen Kumar Reddy S/o.B.Veera Reddy, resident of Door No.2-78, Chiyyapadu village, Chapadu Mandal, Y.S.R.Kadapa District ,Andhra Pradesh.2).Sri.Perla Swathi W/o.Perla Bhargav Reddy,3). Sri.Perla Bhargav Reddy S/o.P.Venkataramana Reddy, resident of Door No.3-32, V.Kothapalli village, Vemula Mandal,Kadapa District, Andhra Pradesh,.by motgages,sale agreements,cour attachments,court disputes,etc,shall be informed to the addresses mentioned below within 5days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

Schedule of property

Schedule-I

[Property covered under Doc.No.2212/2022 of B.Praveen Kumar Reddy ]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Kamalapuram Mandal, Nallingayapalle Gram Panchayat and village accounts, Circar Dry, D.No.129/2 a total extent of Ac.2.08 cents of land and in it Plot bearing No.14 an extent of Ac.0.05 cents and 316 sq.links or 257.2 sq.yards of site and in it constructed RCC building bearing Door Nos.2/129, 2/129-A, 2/129-B and 2/129-C, bounded on:-
East: Pandillapalli - Nallingayapalle Road, West: Site of Bharathi Cement, North: Site of Bharathi Cement, South: Site in Plot No.15;

Within these, site admeasuring East to West on Northern side 58.9 links or 17.9 mts, East to West on Southern side 56.2 ft. or 17.3 mts and North to South on both sides 40 ft. or 12.2 mts comprising a total extent of 257.2 sq.yards and in it constructed RCC building admeasuring East to West 35 ft. or 10.7 mts and North to South 57 ft. or 17.4 mts comprising at total extent of 1985 sq.ft. along with all fixture and appurtenant site therein.

Schedule-II

Item No.1:- [Property covered under Doc.No.2983/2022 of Perla Swathi]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Yarraguntla Mandal, Yarraguntla Nagar Panchayat, Yarraguntla village accounts, Ward No.2, Kranthi Nagar, Interior Area, near Door No.2-425, Circar Dry, Sy.No.732 an extent of Ac.4.70 cents of land converted into house plots under a layout and in it Plot No.27 an extent of Ac.0.06 cents and 290 sq.links or 304.4 sq.yards of vacant site, bounded on:-
East: 15 ft. Road left over by the applicant, Perla Swathi;
West: Site in Plot No.10, North: Site in Plot No.26, South: Site in Plot No.28,

Within these, site admeasuring East to West 67 ft. or 20.4 mts [including 15 ft. width Road], and North to South 40.9 ft. or 12.4 mts comprising a total extent of Ac.0.06 cents and 290 sq.links or 304.4 sq.yards of vacant site of vacant site only.

Item No.2:- [Property covered under Doc.No.2982/2022 of Perla Swathi]

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Yarraguntla Mandal, Yarraguntla Nagar Panchayat, Yarraguntla village accounts, Ward No.2, Kranthi Nagar, Interior Area, near Door No.2-425, Circar Dry, Sy.No.732 an extent of Ac.4.70 cents of land converted into house plots under a layout and in it Plot No.26 an extent of Ac.0.06 cents and 290 sq.links or 304.4 sq.yards of vacant site, bounded on:-
East: 15 ft. Road left over by the applicant, Perla Swathi;
West: Site in Plot No.11, North: Site in Plot No.25, South: Site in Plot No.27

Within these, site admeasuring East to West 67 ft. or 20.4 mts [including 15 ft. width Road], and North to South 40.9 ft. or 12.4 mts comprising a total extent of Ac.0.06 cents and 290 sq.links or 304.4 sq.yards of vacant site of vacant site only.

Schedule-III

[Property covered under Doc.No.11121/2021 of Perla Bhargava Reddy]

Y.S.R.Kadapa District, Kadapa Rural Sub District, Kadapa City and Municipal Corporation, Ramarajupali village accounts, Circar Dry, D.No.178 an extent of Ac.18.10 cents and after subdivision Circar Dry, D.No.114 an extent of Ac.13.18 cents and in it an extent of Ac.1.05 cents of land converted into house plots under a layout and Plot bearing No.13-Part an extent of Ac.0.05 cents or 0.020 hectors of vacant site, bounded on:
East: Plot No.14 of Kokkarapalli Reddamma in the same survey number,
West: Remaining plot No.13 of Mallapu Trilingeswara Reddy,
North: 28 ft. width Road; South: Site in Plot No.15;

Within these, site admeasuring East to West 17 ¼ links or 9.50 mts and North to South 106 links or 21.32 mts comprising a total extent of Ac.0.05 cents or 0.020 hectors or 242.42 sq.yards of site along with right of way and all easementary rights..

**SHAIK KHAJA MOHIDDDIN,** ADVOCATE KADAPA.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన తులసిరెడ్డి



**వేంపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహి స్తున్న పులివెందుల నియోజకవ్గంలోని వేంపల్లె మండలం కత్తులూరు పొలాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న బుడ్డశనగ, పత్తి పంటలను శనివారం తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును కాంగ్రెస్ నాయకులకు చెప్పుకున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎకరాకు రూ.25వేలు వరకు ఖర్చయిందని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాల్లో నీరు నిలిచి వేర్లు, మొదళ్లు కుళ్లిపోయి పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో అనావృష్టి వల్ల నష్ట పోతే జగన్ పాలనలో అతివృష్టి వల్ల రైతులు నష్టపోయినట్లు తెలిపారు. ఎకరాకు రూ.25వేలు చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, స్టూడెంట్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, సత్తార్, బద్రి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం పంపిణీ చేసేంత వరకు నిరసనలు



**ఓబులవారిపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో పనిచేసే ఔట్‌సోర్సింగ్, ట్రైనింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఈ ఏడాది ఫిబ్రవరి 4 నుంచి 12(3) అగ్రిమెంట్ ప్రకారం 535 మంది కార్మికులకు వేతనాలు పంపిణీ చేసి న్యాయం చేయాలని పోరాట కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో పెద్దఎత్తున కార్మికులు నినాదాలతో నిరసనలు వ్యక్తం చేశాకె, ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ గతంలో మూడు రోజులు సమ్మె చేసి సాధించుకున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 60 మందికి మాత్రమే సమాన పనికి సమాన వేతనం వారు చేస్తున్న పనిని బట్టి హోదా కల్పించి వేతనాలు ఇచ్చారని మిగిలిన 535 మంది కార్మికులకు వారు పని చేస్తున్న పనిని బట్టి హోదా ఇవ్వకుండా డిగ్రీ ఉంటే ఎంటీ-1 అని బేసిక్ పే రూ.21,200, డిగ్రీ లేకుంటే ఎంటీఏ-2 బేసిక్ పే రూ.20వేలు అని ఏప్రిల్ నుంచి బ్రాంచ్‌కు ఆర్డరు పంపించడం జరిగిందని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బండారు భాస్కర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఘర్షణలో ముగ్గురికి గాయాలు : పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**అట్లూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

మండలంలోని వరికుంట ఎస్సీ కాలనీకి చెందిన వరికుంట సుబ్బరాయుడు, ఎర్రబెల్లి శ్రీరాములు, వారి బంధువులు శనివారం ఘర్షణపడి గాయపరిచినట్లు వరికుంట భాస్కర్ ఫిర్యాదు మేరకు వరికుంట వంశీ, వరికుంట లక్ష్మీదేవి ముగ్గురికి రక్త గాయాలై చెయ్యి విరగడం, తలకు గాయాలు కావడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ తెలిపారు. అక్టోబర్ 16న జరిగిన రోడ్డు విస్తరణలో వైసీపీకి చెందిన ఇరు వర్గాల వారు ఘర్షణ పడడంతో కేసులు నమోదయ్యాయని, ఆ ఘర్షణలో భాగంగా దాడకి ప్రతి దాడి జరిగి ఉండవచ్చని, ఈ మేరకు విచారణ చేపట్టడం జరిగిందని, ఫిర్యాదుదారులు ఘర్షణ పడి గాయాలపాలై స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## భాష్యం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**బద్వేలు అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :**

పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో యేసు ప్రభువు జన్మదిన వేడుకలను ముందస్తు క్రిస్మస్‌గా ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లలు అందరూ శాంతా క్లాజ్ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల గురించి, క్రైస్తవులు ఎంతో పవిత్రతగా జరుపుకునే క్రిస్మస్ పండుగను జీసస్ జన్మదిన వృత్తాంతాన్ని చిన్నారుల వేషధారణలతో కళ్లకు కట్టినట్లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య, ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్ బాష, ఉపాధ్యాయులు బీరం సుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, రంగయ్య, ప్రసన్న కుమార్, నారాయణ, రంగనాయకులు, గౌరి, ప్రసన్న, భవాని, కస్తూరి, వెంకట సుబ్బమ్మ, రాణి, చంద్రకళ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## పొగమంచుతో రైతులకు ఇబ్బందులు

**దువ్వూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలో గత 3 రోజులుగా తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు వ్యాపించడంతో రైతులు తాము సాగు చేసిన పంటలు దెబ్బతింటున్నాయని ఆందోళన చెందుతున్నారు. మండలంలో గత మూడు రోజులుగా దట్టమైన పొగ మంచు ఉదయం 10 వరకు ఉందని, దీంతో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల వేడి శాతం తగ్గి పంటలు దెబ్బతింటున్నట్లు భావిస్తున్నారు. పొగమంచుతో పంటల నాణ్యత తగ్గిపోతున్నాయని ప్రస్తుతం వరి పైరు చిరు, పొట్ట దశల్లో ఉంది. ఈ పొగ మంచును రైతులు మొగిలి అంటారు. దీని వల్ల వరి ధాన్యంలో ఉన్న పొట్ట పగిలి తెల్ల ఎన్నుగ ఏర్పడుతుందని దీని వల్ల దిగుబడి తగ్గుతుందని రైతులు తెలిపారు. కేపీ ఉల్లి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు పొగమంచు వల్ల దెబ్బతింటున్నాయి. క్రాసింగ్ జొన్న, క్రాసింగ్ మొక్క జొన్న పంటలు పొగ మంచుతో సక్రమంగా క్రాసింగ్ ఆవడం లేదని దీని వల్ల దిగుబడులు తగ్గుతున్నాయని తెలిపారు. కేపీ ఉల్లికి తెగుళ్ల ఎక్కువ అవుతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా గత 3 రోజులుగా వస్తున్న పొగమంచుతో జాతీయ రహదారిపై కూడా వాహనాలు వెళ్లలేక డ్రైవర్లు అవస్థలు పడుతున్నారు. మండలంలో ఇంకా ఈ పొగ మంచు 2, 3 రోజులుల ఉన్నట్లు వాతావరణ శాఖ ద్వారా తెలుస్తోంది.

## గురుదేవర, కాటమరాయుడు ఆలయాలకు భూమి పూజ



**రాయచోటి రూరల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**

రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం కుమ్మరపల్లెలో శనివారం గ్రామ నాయకులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో గురుదేవర, కాటమరాయుడు ఆలయాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సాంస్కృతిక, సాంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే సంక్రాంతి పండగను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకునే క్రమంలో రైతుల పంట సాగుకు అండగా నిలిచే పశువులకు చేపట్టే అతిపెద్ద కనుమ పండగ రోజున చిట్లాకుప్ప ఏర్పాటు చేసి పశువులను బెదిరించి గురుదేవర, కాటమరాయుడు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సంక్రాంతి పండగ ఉత్సవాలకు ముగింపు పలకడం జరుగుతుందన్నారు. ఎక్కడెక్కడో ఉండే గ్రామస్థులను, బంధువులను కుటుంబాలను కలిపే సంక్రాంతి పండగకు ముఖ్యమైన గురుదేవర, కాటమరాయుడు ఆలయాలకు భూమి పూజ నిర్వహించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిశోధనల్లో మల్టి డిసప్లనరీ కీలకం

**కురబలకోట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



విద్యార్థులకు వృత్తిపరమైన అంశాలలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు సియా అభ్యసకలజట్టు కృషి పెంపుకు మల్టి డిసప్లనరీ ఇంజనీరింగ్ పరిశోదనలకు కీలకమని శ్రీసత్యసాయి ఇన్స్టూట్‌ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ ఫార్మర్ వైస్‌ఛాన్సలర్ కేబిఆర్ వర్మా అన్నారు. శనివారం అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ కళాశాలలో అధ్యాపకులకు మల్టి డిసప్లనరీ ఇంజనీరింగ్ పరిశోదనల్లో సవాళ్ళు, అవకాశాలు అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మల్టి డిసప్లనరీ ఇంజనీరింగ్‌లో గ్యాడ్యుయేట్స్, పరిశ్రమల్లోని విద్యార్థుల కెరేర్ పెంపొందించడానికి అద్భుతంగా ఉపయోగపడుతుందన్నారు. దీనిపై అధ్యాపకులు విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్క్‌షాపుల్లో కళాశాల చీఫ్ సైంటిపిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, అసోసియేట్ డీన్ తులసీరామ్‌నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రేమ, శాంతి, కరుణ సందేశాలే క్రిస్మస్ పండుగ

### నేడు ప్రపంచ యేసుక్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్



**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త**

శాంతి, ప్రేమ, కరుణల ప్రబోదించిన మహణీయుడు ఏసుక్రీస్తు జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను దేశంలోని క్రైస్తవులందరూ ఈ పండుగను జరుపుకొంటారు. ప్రతియేడాది డిసెంబరు 25న క్రిస్మస్ పండుగను నిర్వహించుకొనేందుకు క్రైస్తవులు అన్ని ఏర్పాట్లు చేసుకొంటారు. మండల వ్యాప్తంగా అన్ని క్రైస్తవ దేవాలయాల్లో నూతన హంగులతో, విద్యుద్దీపాలంకరణతో రంగు రంగుల కాగితాలతో దేవాలయాలను అందంగా క్రైస్తవులు ముస్తాబు చేస్తారు. క్రీస్తు పుట్టుకను తెలియజేసే పశువులపాక ఏర్పాటు చేసి అందులో బాలయేసును, యేసేబు, మరియమ్మల బొమ్మలను అందంగా రూపొందించి సర్వ మానవాళికి శాంతి, ప్రేమను బోదించిన క్రీస్తు యేసు జన్మించి దాదాపు 2 వేలు సంవత్సరాలు దాటింది. ఆయన చరిత్ర తెలిసిన మహణీయుడు జన్మించిన నాటినుండి క్రీస్తు శకం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు పాటిస్తున్నారు. దేవుని కుమారిడిగా అలా జన్మించిన యేసుక్రీస్తు జననం పశువుల పాకలో జరిగింది. ప్రపంచవ్యాప్తంగా తనదైనా కూడ తన్ను తాను తగ్గించుకొనేందుకై యేసుక్రీస్తు పశువుల పాకలో పుట్టినట్లు చరిత్ర చెబుతోంది. చిన్ననాటి నుండి ఎన్నో మహిమలు చూపుతూ దేవదేవుని కుమారనిగా ప్రజల దృష్టిని క్రీస్తు ఆకర్షించారు. తాను పాపుల కొరకు వచ్చానని ప్రపంచానికి సాటిచెప్పారు. ఇదిగో కన్యక గర్భవతి అయి కుమారునిని కనును.. ఆయనకు ఇమ్మానుయేలు పేరు పెట్టుదురు అని వాఖ్యం పరిశుద్ధగ్రంథంలో రాయబడింది. ఇది ప్రచారంగా క్రీస్తు యేసు జన్మించిన ఆ లేఖనం నెరవేరబడింది. లోకంలో పాపం అధికం కావడంతో మానవులను తన పోలిక చొప్పున రూపొందించిన దేవుడు వారిని రక్షించుటకై తమకు అత్యంత ప్రియమైన కుమారుడు లోకానికి పంపాడు. ప్రతియేడాది ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరి సోదరులు క్రిస్మస్ పండుగ వేడుకలను అంబరాలు సంబరాలతో పండుగను జరుపుకొంటారు. 24వ తేది అర్ధరాత్రి నుండి చర్చి నందు ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభమవుతాయి. 25న ఉదయం, సాయంత్రం వేలల్లో అన్ని ప్రార్ధన మందిరాల్లో క్రిస్మస్ ప్రత్యేక భక్తీ గీతాలు ఆలపించడంతో పాటు ఇంటింటికి క్రీస్తు పుట్టుక సందేశాన్ని తెలియజేస్తారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న చరిత్ర కలిగిన క్రైస్తవ దేవాలయాన్ని అప్పటి జర్మని దొరలు అద్భుతంగా నిర్మించారు. నిర్మించిన దేవాలయాన్ని ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో చూపరులను చరిత్రకు పునాదిగా ఈ దేవాలయం అందరిని ఆకట్టుకొంటోంది. అయితే ఈ దేవాలయాన్ని చూసిన ప్రతిఒక్కరు ఒక్కసారిగా చరిత్ర వెనక్కు మరల్చగల పురాతన దేవాలయంలో రైల్వేకోడూరు దక్షిణాంధ్ర లూథరన్ చర్చి ఒకటి. కులమతాలకతీతంగా, మత సామరస్యానికి ధీటుగా ప్రతిఒక్కరూ ప్రార్థించేవిధంగా ఈ దేవాలయ ప్రాముఖ్యత,

## పింఛన్ల తొలగింపుపై ఆందోళన చెందవద్దు

### - మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి

**బద్వేలు అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజుల నుండి పింఛన్లు తొలగింపు పై అనేక మంది ఆందోళనకు గురవు తున్నారని, పింఛన్ల విషయంలో ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవద్దని మున్సి పల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క పింఛన్ కూడా తొలగించలేదని, కేవలం పింఛన్ల వెరిఫికేషన్ మాత్రమే జరుగుతుందని, విచారణ అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ యధావిధిగా పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హు లైన లబ్ధిదారులందరికీ పింఛన్ తప్పకుండా వస్తుందని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## పీలేరు జడ్పీ బాలికోన్నత పాఠశాల నియోజకవర్గంలోనే ఉత్తమం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి





**పీలేరు, డిసెంబరు 24 ప్రభాతవార్తః**

అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల నియోజకవర్గంలోనే అత్యుత్తమంగా, ప్రశాంత వాతావరణంలో ఉందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కితాబిచ్చారు. శనివారం స్థానిక అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో హెచ్ఎం జయమ్మ అధ్యక్షతన మండలంలోని 8వ తరగతి విద్యార్థులకు బైజుష్ ప్రీలోడెడ్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం మొత్తం మీద దాదాపు 3000 మంది 8 వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు తరగతి గదుల బయట ఎప్పుడైనా ఎక్కడైనా సబ్జెక్టును నేర్చుకునేలా ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. ట్యాబ్‌లు పంపిణీతో విద్యార్థులు ప్రయివేటు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్లేయర్ బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌ను పొందుతారని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతిలో ప్రవేశించిన ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం మారిన కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఇవి ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తాయని తెలిపారు. భారతదేశంలో మొదటిసారిగా కేవలం ఏపీలో మాత్రమే ఇలా పేద విద్యార్తులకు ట్యాబులు అందజేయడం తదితర సంక్షేమ పథకాలను విద్యార్థులకు వసతిదీవెన, విద్యాదీవెన వంటివి అందజేసి విద్యార్తులకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎందే అన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి మాట్లాడుతూ అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగిందని కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నాడు-నేడు పథకం ద్వారా ఈపాఠశాల అతి సుందరంగా మారినందుకు చాలా సంతోసంగా ఉందన్నారు. సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా మాట్లాడుతూ రూ.30వేలు ఖరీదు గల ట్యాబ్‌లను విద్యార్తులకు అందిస్తున్నారని అనారు. జగనన్న ప్రభుత్వంలో ఏవిధంగా ఉన్నాయని తల్లి దండ్రులు తమకు తాము ప్రశ్నించుకుని 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటువేసి జగనన్నను తిరిగి సీఎం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, అలాయాస్‌సామియానా షఫీ, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, ఎన్వీ చలపతి, స్టాంపుల మస్తాన్, హబీబ్, ఆబిద్, నాగభూషణం, వైసీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి సుంకర చక్రధర్ అలాయాస్ చక్రి, సురేంద్ర, కలికిరి ఎంఈఓ రంగనాధరెడ్డి, ఉపాధ్యాయులు రామమూర్తి, సురేంద్రనాధరెడ్డి, సుధారాణి, జానం సుజాత, శ్రీకళ, సౌజన్య, వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా భూదేవి శ్రీదేవి సమేత శ్రీనివాస కళ్యాణం



**టి.సుండుపల్లి.డిసెంబర్ 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విరూపాక్షాలయంలో కన్నులపండుగగా వైభవంగా కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం భక్తి శ్రద్దలతో కుంకుమార్చన అభిషేకం సాంప్రదాయం బద్ధంగా కళ్యాణం నిర్వహించగా గోవింద నామస్మరణలతో మారుమోగింది. గోవింద మాలాధారణ భక్తులు ప్రతి ఏటా కాలినడకన తిరుమల మహా పాదయాత్రకు వెళ్తారు. అందులో భాగంగానే 14వ మహాపాదయాత్ర ముందు శనివారం స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణానికి మండల కేంద్రంత పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కళ్యాణానికి హాజరయిన గోవింద మాలాధారణ భక్తులకు సాధారణ భక్తులకు ఆరుగురు దాతలు కళ్యాణ విందు బోజనాన్ని ఏర్పాటు చేశారు.

## కాఫర్ వైర్ కోసం ట్రాన్స్‌ఫార్మరం బద్దలు కొడుతున్న దొంగలు - రైతన్నల గగ్గోలు



**చిట్వేలి, డిసెంబరు 24 ప్రభాతవార్త**

ఆదాయం వస్తే చాలు ప్రాణాపాయం ఉందని తెలిసినా దొంగతనాలకు వెనుకాడడం లేదు కొందరు ప్రబుద్దులు. గత కొద్దిరోజులుగా చిట్వేలి మండల పరిధిలో రాత్రి సమయాల్లో విద్యుత్తు ప్రవహిస్తూ ఉన్నా కొందరు జంపర్ వైర్లను కట్‌చేసి ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్లను దొంగలిస్తున్నారు. వేలాది రూపాయలు వస్తాయన్న ఆశ ముందు తమ ప్రాణాలను కూడా లెక్కచేయడం లేదు. కొద్దిరోజులు వ్యవధిలోనే కెవస్ అగ్రహారం నందు ఒకటి, బి.కొత్తపల్లె సమీపంలో 3 ట్రాన్స్‌ఫార్మర్‌లను బద్దలు చేసి కాపర్ వైర్‌ను దొంగలించారు. అయితే ప్రస్తుత రబీ సీజన్‌లో అరటి, బొప్పాయ తదితర పంటలను రైతులు విస్తారంగా సాగు చేస్తూ ట్రాన్స్‌ఫార్మర్‌లకు దొంగల రూపంలో ఇబ్బందులు ఎదురవ్వడంతో ఇదెక్కడి తీరు అని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయంపై మండల విద్యుత్తు అధికారిని చలపతిని వివరణ అడుగ్గా ప్రణాళిక ప్రకారమే పరిసరాలపై అవగాహన ఉన్నవారే ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని, పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారని, అట్టి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. త్వరలోనే రైతులకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## అన్నదానం కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు పట్టణంలో గత ఎనిమిది నెలలుగా ప్రతి శనివారము ప్రతి పౌర్ణమికి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు అందులో భాగంగా శనివారం స్థానిక అన్వర్ థియేటర్ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులు పక్క ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు నిరాశ్రయులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భుజించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇన్ని రోజులుగా అన్నదానం కొనసాగిస్తున్న చల్ల రాజగోపాల్ కు భగవంతుడు మరింత శక్తిని ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని వారు భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రముఖులు అధికారులు అన్నదానం కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు అధికారులు అన్నదానం కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ జై శంకర్ రమణ శ్రీనివాసులు రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త**



స్థానిక నూనెవారిపల్లె రోడ్డులోని షిర్డీసాయి రెయిన్‌బో స్కూల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ సంబరాలను నిర్వహిం చారు. విద్యార్థులు వివిధ వేషదారణతో ఆకట్టుకొన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించు కొని విద్యార్థులు ధరించిన వివిధ వేషదారణల దుస్తులతో సహచర విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రీజెన్సీ నలందా, ఫ్యూచర్‌మైండ్స్ స్కూల్లోను, ఇతర పాఠశాలల్లో క్రిస్మస్ ముందస్తు సంబరాలను నిర్వహించారు.

## వైసిపి పాలనలో రోడ్ల పరిస్థితి దయనీయం

**నందలూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పాలనలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని మండల టిడిపి అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శనివారం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్ రాయులు సూచన మేరకు ఇదేమికర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆడ పూరు లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశంపార్టీ వారికి అండగా నిలబడి ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటి సుబ్బరాయుడు, గొబ్బిళ్ల సుబ్బరాయుడు, శ్రీనాథ్, శివ జ్యోతి, గుండు సురేష్, చామంచి పెంచలయ్య, మదన మోహనపురం ఉప సర్పంచ్ పెంచలయ్య, గౌస్‌బేగ్, కిరణ్, శ్రీను, శివక్రిష్ణ పాల్గొన్నారు.

## అర్హులకు అన్యాయం జరగదు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఎట్టి పరిస్థితుల్లో పింఛన్లు తొలగించదని రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, మేనేజర్ శేషఫణితో పాటు సచివాలయాల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలో పింఛన్లు తొలగించినట్లు వస్తున్న సమాచారంపై వారితో చర్చించారు. ఎక్కడైనా పింఛన్లు తొలగించినట్లయితే పరిశీ లించి మరలా నివేదిక పంపుతామన్నారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు న్యామతుల్లా పాల్గొన్నారు.

## శరవేగంగా ముదివేడు రిజర్వాయర్ పనులు

**మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :**



జిల్లాలోనే అతిపెద్ద రిజర్వాయర్‌గా నిర్మాణ పనులు జరుగుతున్న ముదివేడు రిజర్వాయర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.759కోట్లతో జరుగుతున్న ఈ పనులు ఏడాదికల్లా పూర్తి అవుతాయని జలవనరులశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. నిత్యం కరువుకాటకాలతో ఇబ్బందులు పడే తంబళ్ళపల్లె రైతాంగానికి ఈ రిజర్వాయర్ ఆశలు చిగురింపుచేస్తోంది. ఈ నియోజక ప్రజల కష్టాలు ఎట్టకేలకు తీరుతున్నాయి. గతంలో కరువుతో ఇబ్బందులు పడుతూ ఈ ప్రాంత ప్రజలు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి మహానగరాలకు వలస వెళ్ళారు. వర్షం పడితే కాని పంటలు పండని ప్రాంతంలో పెద్దిరెడ్డి కుటుంబీకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం ప్రజలకు కలిసి వచ్చింది. కురబల కోట మండలం పిచ్చలవాండ్లపల్లె వద్ద రిజర్వాయర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రిజర్వాయర్ పూర్తి అయితే తాగు, సాగునీరు కింద 40వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇస్తారు. ఈ సాగునీటితో పాటు తంబళ్ళపల్లె, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల వారికి తాగునీరు అందిస్తారు. ప్రతిష్టాత్మక ఆర్ఆర్‌సిఐఐపిఎల్ కాంట్రాక్టు కంపెనీ పనులు చేపడుతున్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా ఈ రిజర్వాయర్‌కు నిటిని నింపనున్నట్లు ఇరిగేషన్ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వర్షపునీరు కూడా ఈ రిజర్వాయర్‌కు చేరుతాయి. మరో వైపు గండికోట నుంచి కూడా రిజర్వాయర్‌కు నీరు అందిస్తారు. రిజర్వాయర్ నిర్మాణం పట్ల ఎంపి, ఎమ్మెల్యేలను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**బద్వేలు అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :**



పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో యేసు ప్రభువు జన్మదిన వేడుకలను ముందస్తు క్రిస్మస్‌గా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. సందర్భంగా కరస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ జీసస్ జన్మదిన వృత్తాంతాన్ని చిన్నారుల వేషధారణల తో కళ్లకు కట్టినట్లు వివరించడం జరిగింది. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య, ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్ బాష, ఉపాధ్యాయులు బీరం సుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, రంగయ్య, ప్రసన్న కుమార్, నారాయణ, రంగ నాయకులు, గౌరి, ప్రసన్న, భవాని, కస్తూరి, వెంకట సుబ్బమ్మ, రాణి, చంద్రకళ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.








